# అనగనగా... ఒక కథ

అనగనగా ఓ డైరెక్టరు. ఆయన పేరు అయోమయం. ఓ మహా నటుడితో సినిమా తీస్తున్నాడు. అసలే అయోమయంగారైనా ఆ మహానటుడి ప్రవర్తనకి అయ్యోమయమయం అయిపోతున్నాడు.

# ఏడు టెక్నీషియన్ల కథ

## (ఎ నాన్‌సెన్స్ స్టోరీ)

ఆ మహానటుడికి వినయం వందనం ఎక్కువే! ఎటొచ్చి సెట్లోకి వచ్చేటప్పటికి చిర్రూబుర్రూలాడుతూ చిరాకు పడుతుంటాడు.

రెండు మూడుసార్లు సెట్టు గోడకి తల బాదుకోవాలని- సెట్టు కూలిపోతుందని భయమేసి ఆ ప్రయత్నాన్ని ఆపుకొని తన కో-డైరెక్టర్ కంగాళిని పిలిచాడు. కాదు కాదు అరిచాడు. కాదు కాదు కాదు అరుస్తూన్నట్టు పిలిచాడు.

''యస్ సార్'' కో-డైరెక్టర్ కంగాళి వినయంగా వచ్చి అయోమయంగారి ముందు నిలబడ్డాడు.

(ఇక్కడ నుంచీ రైటర్ ఉండడు-కథ మొదలు ఇదే అని గమనించాలి పాఠకులు)

**అయోమయం:-** ఏంటయ్యా కంగాళి..మహానటుడు మన హీరోగారు సెట్లో ఉన్నప్పుడు చిర్రూబుర్రూలాడతాడు. ఇంటి నుంచీ రాగానే నవ్వుతూ పాద నమస్కారాలు చేస్తాడు. నాకంతా అయోమయంగా ఉందయ్యా! కారణం కనుక్కుని నాకు విషయం చెప్పు.

**కంగాళి:-** (కంగారుపడ్తూ) సార్..ప్రొడ్యూసర్ పినాసిగారు డబ్బులు ఇవ్వలేదేమో సార్. అడిగి చెప్తాను.

★ ★ ★

**కంగాళి:-** ప్రొడ్యూసర్‌గారు ప్రొడ్యూసర్ గారు మన మహానటుడు హీరోగారు సెట్లో ఉన్నప్పుడు చిర్రుబుర్రులాడతారు. ఉత్తప్పుడు నవ్వుతూ నమస్కరిస్తాడు అని డైరెక్టరు అయోమయంగారు నన్ను అడిగారు. నాకు తెలీక మీ దగ్గరకు వచ్చాను.

**పినాసి:-** నా పేరు పినాసేగాని నేను డబ్బులు డిలే చెయ్యనే- హీరో మండిపడ్తున్నాడంటే మేకప్ మేన్ వెల్లా వెల్లయ్య ఏసే రంగుల్లో ఏదన్నా గడబిడ ఉందేమో! నేను కనుక్కుంటా.

★ ★ ★

**పినాసి:-** ఏమయ్యా వెల్లా వెల్లయ్యా మన మహానటుడు హీరోగారు సెట్లో ఉన్నప్పుడు చిర్రుబుర్రులాడతారు. ఉత్తప్పుడు నవ్వుతూ నమస్కరిస్తాడు- అని డైరెక్టరు అయోమయం గారు కంగాళిని అడిగాడు. కంగాళి వచ్చి నన్ను అడిగాడు..నీ వల్లేమన్నా...ప్రోబ్లం- అంటే నువ్ వాడే రంగులు వికటిస్తున్నాయా అని..

**వెల్లయ్య:-** సార్..మీరు నమ్మితే నమ్మండి- లేకపోతే ఉద్యోగం ఊడపీకి పొమ్మనండి! కానీ నా స్కిల్‌నీ నా మెటీరియల్ క్వాలిటీని అనుమానించద్దు- అదేమైయ్యుండవచ్చంటే..ఆ..కెమెరామెన్ హీట్‌లైట్లు కళ్లలోకి కొడుతున్నాడేమో..నేను అడిగొస్తా

★ ★ ★

**వెల్లయ్య:-** మెల్లాగారూ..కెమెరామేన్ మెల్లాగారూ..మన హీరో మహానటుడుగారు..ఇంటి నుంచి వచ్చేప్పుడు హాయిగా నవ్వుతుంటారు కానీ సెట్‌లోకొచ్చాక చిర్రుబుర్రులాడతారు కారణం ఏంటి అని అయోమయంగారు కంగాళీ నడిగాట్ట..కంగాళీ ప్రొడ్యూసర్‌గార్ని అడిగాట్ట-పినాసిగారు నా దగ్గరకొచ్చి అడిగాడు..మీ హెవీ లైట్స్ ఆయనన్నేవన్నా ఇబ్బంది పెడుతున్నాయా?

**మెల్లా:-** చూడండి సార్ నేను బౌన్స్ లైటింగ్ తప్ప చేయను. సాఫ్ట్ లైట్ మీద గాని వర్క్ చేయను- మీకు తెల్సుగా ఇంట్లో ప్రోబ్లమ్ ఉంటే మా రిఫ్లెక్టర్లకన్నా ఎక్కువ రిఫ్లెక్టవుతా.

**వెల్లయ్య:-** ఇంట్లో ప్రోబ్లమ్సా నేనిప్పుడే..మేడమ్ తింగరిబుచ్చిగార్ని కలిసి కథను కనుక్కుంటా

**మెల్లా:** నువ్వొద్దు-కథ ప్రకారం నేను వెళ్లాలి.

★ ★ ★

**హీరో భార్య తింగరిబుచ్చి:-** నానేటి..కథప్రకారం నాతో కలవడవేటి-ఏటిబాబు ఏటి నీ కథ- అసల్నే మా ఇంటాయన కూడా లేడు- ఏదో పినాసిగారి సూటింగంట దానికెళ్లినారు- మా ఆయన ఏటనుకుంటున్నావో మాంచి ఈరో- మగానటుడో ఏటో అంటారు ఆ...

**మెల్లా:-** అమ్మా నేను ఆయన దగ్గర పనిచేస్తున్న కెమెరామేనన్‌ని

**తింగరిబుచ్చి:-** అంటే ఫోటోలు గీనా తీస్తారూ..ఆ పనా?


**మెల్లా:** అమ్మా కరెక్ట్‌గా ఊహించి నన్ను సగం రక్షించారు.

**తింగరిబుచ్చి:-** ఆయన పన్లోకి కరెస్టుగా రావట్లేదా ఏంటి? నన్ను కలవనానికి వొచినారు?

ఆ మహానటుడికి వినయం వందనం ఎక్కువే! ఎటొచ్చి సెట్లోకి వచ్చేటప్పటికి చిర్రూబుర్రూలాడుతూ చిరాకు పడుతుంటాడు.రెండు మూడుసార్లు సెట్టు గోడకి తల బాదుకోవాలని- సెట్టు కూలిపోతుందని భయమేసి ఆ ప్రయత్నాన్ని ఆపుకొని తన కో-డైరెక్టర్ కంగాళిని పిలిచాడు. కాదు కాదు అరిచాడు. కాదు కాదు కాదు అరుస్తూన్నట్టు పిలిచాడు.

**మెల్ల:** వస్తున్నారమ్మా..కానెందుకో జరకో పంగా ఉంటారు. అది.. అదే...ఆ కోపానికి కారణం ఏంటని మా పెద్దాయనకి అనుమానం ఏసి కుర్రాయనని అడిగారంట- గప్పుడీకుర్రాయన మా అందరి పై మొగుడు పినాసిగార్ని అడిగాడంట! ఆయన నాకే సంజుతవులే గనుకుంటూ గిందంతా రంగులేసే..సారు కుర్రే అయి ఉంటదని ఆయన్ని అడిగారమ్మా-ఆమట్నిగీయనగారు..దడదడ ఆయని అడిగారు. ఆయనగారు పోటో తీసేబాబుదే తప్పనేసి నంక నాకాడికొచ్చినారు. నేను కథప్రకారం మీతాన కొచ్చినా..అంచేత మీరే నాకు కారణం గిట్టా సెప్పా.






**తింగరిబుచ్చి:-** నేను కారణం సెప్పాలా...ఇది మరీ బావుంది. ఇంట్లో బాగానే వుంటారు. మరి ఆడకొచ్చేటప్పటికి..ఇలా అవుతున్నారంటే అక్కడ మీరిచ్చే సొక్కాపంట్లాముల్లో తేడా వుంటుంది. ఆ దర్జీవాడు అందులో సీమల్ని పెడుతున్నాడో, తేల్లు కుడుతున్నాడో తేల్చేసుకుందారి- బేగే ఆడి కాడకి తీసుకెళ్లు-అమ్మా మీరొత్తే బాగోదేమో..నేనే వెళ్లి కాస్ట్యూమ్ టైలర్ టైటాల్‌తో మాట్లాడతాను. కథ ప్రకారం నానే ఎల్లాలిపద-

★ ★ ★

**టైలర్ టైటాల్:** అహహ్హహ్హహ్హ-

అమ్మగారూ అయ్యగారు ఇంటి దగ్గర ఏ బట్టలేసుకుంటారు

**తింగరిబుచ్చి:-** సీ..సిగ్గుగూడాను అయేం ఎదవ ప్రెశ్నన్లూ..నీకు..సిగ్గూ శరం లేకపోయినా నాకున్నాయ్-నేను సెప్పలేను

**టైలర్ టైటాల్:-** అమ్మగారూ..మీరేం చెప్పక్కల్లేదు గానీ..మీవారు ఎంత మహానటుడైనా..60 అంగుళాల పొట్టని 40 అంగులాల్లో బిగించి ఫాంట్ కుడితే నఉవ్వగల్రా..చెప్పండి

**(ఇక్కడ..రైటర్ ఇన్వాల్ అవుతున్నాడు)**

కథైపోయింది..ఇది అనగనగా ఏడు చేపల కథ కాదు..ఏడు టెక్నీషియన్ల కథ- బస్.

★